# బిల్లు చెల్లించాలి కానీ
# ఫుడ్ ఆర్డర్ చేయలేరు

- అన్నట్టు యూజీసీ కొత్త నిబంధనలు ఉన్నాయి
- విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదు
- రాష్ట్రాలు పాలన విభాగాలు కాదు దేశ పురోగతికి జీవనాడి
- తిరువనంతపురం జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి




**హైదరాబాద్, ఫిబ్రవరి 20, నవభూమి ప్రతినిధి-** మీరు బిల్లు చెల్లించాలి కానీ ఫుడ్ ఆర్డర్ చేయలేరు అన్న తరహాలో యు జి సి కొత్త నిబంధనలు ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రజల పక్షాన సమ్మేళనానికి హాజరైన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ చర్చ ఎంతో విలువైనదిగా సీఎం రేవంత్ రెడ్డి భావించి, వారు ఈ సమ్మేళనానికి రాలేకపోయినప్పటికీ రాష్ట్రాలు తమ సొంత విద్య భవిష్యత్తును రూపొందించుకోవడంలో స్వయం ప్రతిపత్తి కోసం బలమైన వాదన వినిపించేందుకు నన్ను పంపారని డిప్యూటీ సీఎం తెలియజేశారు. గురువారం కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో స్థానిక రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ ఉన్నత విద్య సమ్మేళనంలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. ఈ సమ్మేళనం లో యూజీసీ ముసాయిదా నిబంధనల ప్రభావం, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి, తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో చేపట్టిన కార్యక్రమాల గురించి డిప్యూటీ సీఎం ముందుగా ప్రసంగించి.. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలకు నిధులు సమకూర్చడంతో పాటు నిర్వహించాలని మాత్రమే కేంద్రం భావిస్తు వైస్ ఛాన్సలర్ ల నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు కీలకమైన నిర్ణయాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగిస్తున్నారని వివరించారు. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రాలు భవనాలు ప్రారంభించే రిబ్బన్ కటింగ్ అధికారానికి మాత్రమే పరిమితమవుతాయని అన్నారు. విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదు ఇది ఉమ్మడి జాబితాలోని అంశం అన్నారు. ఆయా రాష్ట్రాలు వారి ప్రజలకు, వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను, వ్యవస్థలను నిర్మించుకుంటారని, ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి పోలిక ఉండదు అన్నారు. స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రము అందించలేదు అన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న అంశాన్ని చర్చలకు పరిమితం కాకుండా అంతా కలిసి నొక్కి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనప్పుడు కేంద్రం తప్పక వినాలి అన్నారు. రాష్ట్రాలు కేవలం పరిపాలన విభాగాలుగా మాత్రమే కాదు అవి ఈ దేశ పురోగతికి జీవనాడి వంటివి అన్నారు. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి, అక్కడ యువత ఆకాంక్షలు, అధిగమించాల్సిన ప్రత్యేక సవాళు ఆ రాష్ట్రాలకే తెలుస్తాయి అన్నారు. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేము, దానిని అవసరమైన చోట పెంపొందించాలి, రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలి అన్నారు. సహకారం అంటే బలవంతం కాదు సంప్రదింపులు అని అర్థం, కేంద్రం నిజంగా సహకార సమాఖ్య వాదాన్ని విశ్వసిస్తే చర్చించాలి అన్నారు. రాష్ట్రాలు సహాయాన్ని అడగడం లేదు మన సరైన పాత్రను నొక్కి చెబుతున్నామని అన్నారు. రాష్ట్రాలు ఐక్యంగా గళం విప్పితే ఆ ప్రతిధ్వనులు ఎంత దూరమైనా చేరుతాయని చరిత్ర మనకు చెబుతుందని వివరించారు. విద్య అంటే మనసులను తెరవడానికి మార్గం, తలుపులు మూసి వేయడానికి కాదు, స్వయం ప్రతిపత్తి, సుపరిపాలన ద్వారా మనకు మాత్రమే కాదు రాబోయే తరాలకు కూడా తెరిచి ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని అన్నారు

**అభివృద్ధికి మూల స్తంభం విద్య: డిప్యూటీ సీఎం**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిప్యూటీ సీఎం వివరించారు. దీంతోపాటు సహకార సమాఖ్య వ్యవస్థ, యుజిసి తాజా నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. విద్యావంతులుగా, చురుకుగా, సంఘటితంగా, ఆత్మవిశ్వాసంతో ఉండండి.. ఎప్పుడు వదిలి పెట్టొద్దు అన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవన సూత్రాలను ఉదహరిస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రారంభించారు. అభివృద్ధికి విద్య మూలస్తంభంగా భావించి తెలంగాణ రాష్ట్రంలో విశాఖకు అత్యధిక ప్రాథమిక ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపిస్తునట్టు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని నిర్మిస్తున్నామని, పాఠశాల మొదలుపెడితే విశ్వవిద్యాలయం వరకు ప్రాధాన్యత క్రమంలో ఉపాధ్యాయుల భర్తీ చేపట్టినట్టు తెలిపారు. సాంకేతిక కోర్సుల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, విద్యా రంగంలో డిజిటల్ తెలంగాణ కు ప్రోత్సాహం కల్పిస్తున్నామని, ఉన్నత విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు బోర్డు పరీక్షలతో పాటు పోటీ పరీక్షల్లో నిరంతరం అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ సంస్థల ప్రభావాన్ని నిరూపిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ నిరంతర విద్యా ప్రగతితో రాష్ట్రంలో విద్యార్థుల నమోదు నిష్పత్తి 40 శాతానికి పెరిగిందని, జాతీయ సగటు చూస్తే 28.4% గా ఉందని తెలిపారు. విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కేంద్రం గౌరవించాలని తెలిపారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి పై అత్యున్నత న్యాయస్థానం రాజస్థాన్ వర్సెస్ భారతీయ యూనియన్ కేసులో 'భారతదేశం ఒక సమాఖ్య రాజ్యాంగ ఉందని' పేర్కొన్న అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు. కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్రం కేసులో 'సమాఖ్య వ్యవస్థ భారత రాజ్యాంగంలోని ప్రామాణిక లక్షణం' అని పేర్కొన్న సందర్భాన్ని డిప్యూటీ సీఎం సమ్మేళనంలో ఉదహరించారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ ల నియామకం, సెర్చ్ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగించడం, వైస్ చాన్సలర్ ల అర్హత ప్రమాణాలను మార్చడం ఆందోళనకర అంశం అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష తప్పనిసరి చేయడం మూలంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. బ్రూకింగ్స్ నివేదిక ప్రకారం భారతదేశంలోని ప్రతి ఉన్నత విద్యాసంస్థలు సగటున 690 మంది విద్యార్థులే ఉంటారు అయితే చైనాలో ఇది 16,000 గా ఉంది అన్నారు. మూడు వేల మంది విద్యార్థుల నమోదు కనిష్ట ప్రామాణికంగా పెడితే అనేక ఉన్నత విద్యాసంస్థలు మంచి ర్యాంకింగ్, ఫండింగ్ పొందే అవకాశాలు కోల్పోతాయి అన్నారు.



నవభూమి
తెలంగాణ
అనుబంధం
21 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:4
www.epaper.navabhoomi.in

# ఆదానీ కోసం
# దేశాన్ని టాకట్టు

- మోడి విధానాలు వల్ల భారతీయులకు తీరని అవమానం
- మాజీ సిఎం కేసిఆర్‌కు కమ్యూనిస్టుల గూర్చి మాట్లాడం చెల్లదు




**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20:(నవభూమి ప్రతినిధి)** భారతదేశాన్ని లూటీ చేస్తున్న ఆదానీపై అమెరికాలో నమోదైన అవినీతి, లంచం కేసులో తప్పించడానికే మోడీ అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో సమావేశం అయ్యాడని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం షాపూర్ నగర్ ఏఐటీయూసీ పొట్లూరి నాగేశ్వర్రావు భవన్ లో జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కూనంనేని సాంబాశివారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశాంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ అమెరికా వెళ్లి ట్రంపును కౌగిలించుకోవడం ధృతరాష్ట్ర కౌగిలిగా మారిందని కేవలం వ్యాపారస్తుల కోసం వెళుతున్నాడు కానీ అమెరికాను భారతదేశ పౌరులను సంకెళ్లు వేసి పంపిస్తుంటే కనీసం ఖండించకుండా ట్రంప్ ని పొగడడం మోడీకే చెల్లిందని, మోడీ విధానాల వల్ల భారతీయులకు అవమానకరంగా మారిందని, అదేవిధంగా దేశంలో మోడీ మత రాజకీయాల వల్ల ప్రజల మధ్య విద్వేషాలు పెరిగిపోయాయని, అంతేకాకుండా కుటుంబ సభ్యులను కూడా విడదీసి పరిపాలన సాగిస్తున్నాడని ఇలా కేవలం తన పదవి కోసం అనేక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని దీనిని కమ్యూనిస్టులు ప్రతిఘటిస్తారని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కేసీఆర్ కమ్యూనిస్టుల గురించి నిన్న మాట్లాడడం చెల్లదని కెసిఆర్ తన రాజకీయాల గురించి మాట్లాడుకోవాలి కమ్యూనిస్టుల గురించి మాట్లాడే హక్కు లేదని ముందుగా తనని ఎన్నుకున్న ప్రజల కోసం ప్రతిపక్ష నాయకునిగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ అవలంబించినవిధానాలనఅవలంబిస్తున్నారని ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా తాత్సరం చేస్తుందని, వెంటనే ఆర్టీసీ కార్మికుల యూనియన్లను పునరుద్ధరించి ఎన్నికల నిర్వహించి ప్రజాస్వామ్యత వాతావరణాన్ని కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ వదిలిన చెక్కులను తొడుక్కొని అనేక నిర్ణయాలు తీసుకుంటుందని కావున వెంటనే అటువంటి విధానాలను సమీక్షించుకొని కమ్యూనిస్టులు సూచించిన విధంగా ప్రజా సంక్షేమ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇదే విధమైన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కమ్యూనిస్టులు కచ్చితంగా పోరాడుతారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏర్పడి వందేళ్లు అయిన సందర్భంగా రాష్ట్రం యొక్క అన్ని జిల్లాలలో, మండలాలలో, గ్రామాలలో పార్టీని పునర్నిర్మాణం కోసం మహాసభ నిర్వహిస్తున్నామని, రాంబాబు రోజుల్లో ఖమ్మంలో ఐదు లక్షల మందితోటి అతిపెద్ద బహిరంగ సభను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ ప్రాంతంలో కుత్బుల్లాపూర్ లో జగద్గిరిగుట్ట ప్రాంతంలో 3000 ఎకరాలను 25వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాలను పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని, అదే ఉరవడిని కొనసాగిస్తూ నేడు కొద్దిలాపూర్ జగద్గిరిగుట్ట ప్రాంతంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కొరకు సిపిఐ చేసిన పోరాట ఫలితంగా 25 ఎకరాలను కేటాయించడం జరిగిందని, పరికిచెరువు పరిరక్షణ కొరకు చేసిన ఉద్యమం వల్ల హైడ్రాధికారులు చెరువును పరిరక్షించడానికి చర్యలు మొదలుపెట్టారని ఇవి సిపిఐ సాధించిన ఫలితాలని, రానున్న రోజుల్లో బస్ డిపో ఏర్పాటు కొరకు, గురుకుల పాఠశాలల కొరకు ఉద్యమిస్తామని, గాజులరామారంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి కూడా సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. మేడ్చల్ జిల్లాలో కూడా రాబోవు స్థానిక ఎన్నికల్లో పార్టీని నిలబెట్టి అనేక స్థానాలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పతాకాన్ని కార్యాలయం ఎదురుగా ఆవిష్కరించడం జరిగింది. సమావేశానికి ముందు ప్రజా ఉద్యమాలలో అమరులైన వారికి సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. కుత్బుల్లాపూర్ మండలం, షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో జరిగిన సిపిఐ మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ విఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ యూసూఫ్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు

## యాసంగి వరి ధాన్యం కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన అవగాహన సదస్సు ఎమ్మార్వో నారాయణ



చేగుంట క్లస్టర్ రైతు వేదికలో రైతులకు 2024-25 యాసంగిలో వరి ధాన్యం కొనుగోలులో తీసుకొనే జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా మండల తాసిల్దార్ నారాయణ మాట్లాడుతూ వరి కోత చేపట్టేటప్పుడు హార్వెస్టర్లో ఉండే ఫ్యాన్ బెల్ట్ యొక్క వేగం పెంచాలని తద్వారా తాలు గింజలు ధాన్యంలో రాకుండా నివారించవచ్చు. ధాన్యాన్ని ముందుగానే ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, తేమ శాతం 17% కంటే తక్కువ ఉండాలని, ఖచ్చితంగా ధాన్యాన్ని జల్లెడ పట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం హరి ప్రసాద్ ఏఈఓ మాధవి ఐకెపి సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందజేత

### నిరుపేద వివాహానికి బియ్యం అందించిన సంద్రుగు శ్రీకాంత్



**చేగుంట ఫిబ్రవరి 21 నవభూమి-** చేగుంట మండల పరిధిలోని ఉల్లితిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన నల్ల పద్మ సత్యనారాయణ కూతురు శిరీష వివాహానికి లిదుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ 50 కిలోల బియ్యం అందించారులి. ఈ కార్యక్రమంలో మెట్టు కిషోర్, దాసరిఅంతయ, మెట్టు భూపాల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## చికిత్సత కోసం రెండు లక్షల విలువైన ఎల్ఓసి అందజేత

**రామగిరి-నవభూమి:** రామగిరి మండలం రేణికింట్ల రాజేశ్వరి కి అనారోగ్య వైద్య చికిత్స కి సంబందించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు, సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రెండు లక్షల ఎల్ఓసి వారికి



హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## మండల కేంద్రంలో నూతన అంబులెన్స్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి జూపల్లి

■ ఎన్నో ఏళ్లగా ప్రభుత్వ హాస్పిటల్ కు అంబులెన్స్ కేటాయించిన రాష్ట్ర మంత్రి జూపల్లికి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





**వీపనగండ్ల ఫిబ్రవరి 21 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా పాలన లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని రాష్ట్ర శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిహెచ్ ఆసుపత్రికి మంజూరైన 108 అంబులెన్స్ ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా 25 లక్షల రూపాయలు మంజూరు కాగా సిమెంట్ రోడ్లు డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ, కస్తూర్బా పాఠశాలలో మెయింటెనెన్స్ పనులకు 15 లక్షల రూపాయలు మంజూరు కాగా అట్టి పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు భూమి పూజ నిర్వహించారు. సిహెచ్సి ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి వైద్యం సదుపాయాలు అందుతున్నాయి, ఎంతమంది వైద్యులు, సిబ్బంది ఉన్నారని వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో తగినంత సిబ్బంది లేరని కేవలం ముగ్గురు వైద్యులు మాత్రమే డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి స్థాయిలో వైద్యులను సిబ్బంది నియమించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు డాక్టర్ గోదాల బీరయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,,, ఎన్నో సంవత్సరాలుగా మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పటల్ లో ఎంతోమంది ప్రాణాలు కూలిపోయిన సందర్భాలు ఉన్నాయి వీటి అన్నిటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అంబులెన్స్ కేటాయించినందుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉన్నటైట్ అంబులెన్స్ కోఆర్డినేటర్ రవికుమార్, వనపర్తి జిల్లా 108 అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ రత్నం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య, గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఫామ్ రాజశేఖర్, వనపర్తి జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, గంగిరెడ్డి, నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, ఎస్ రవీందర్ రెడ్డి, గోపి, కావలి మహేష్, ముంత రాజు, నరేందర్ రెడ్డి, బసవరాజు, ఆదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మహిళలు స్వయం ఉపాధి పొందాలి: లహరి డిజైనర్ సంధ్య





**రామగిరి-నవభూమి:** మహిళలు స్వయం ఉపాధి పొందాలని లహరి డిజైనర్ బోటిక్(పెద్దపల్లి) ప్రొప్రైటర్ పోలు సంధ్య అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల లో ఆర్.ఎస్.కే ఆపన్న హస్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా శిబిరంలో శిక్షణ తీసుకున్న మహిళలకు ఎన్. ఎ.సి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గురువారం రెండవ రోజు పురస్కరించుకుని ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు. మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలన్నారు. ఎవరు ఊహించని విధంగా గొప్ప ఆలోచనతో ఎన్ని కోట్లు ఉన్నా సరే ఎవరు ధైర్యం చేయలేని విధంగా రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఆర్.ఎస్.కె ఆపన్న హస్తం అనే స్వచ్ఛంద సంస్థ నిర్మించి దాని ద్వారా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, అన్నదానాలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు ఆర్థిక సహాయాలు, ఆలయాలకు విరాళాలు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అయినప్పటికీ తన గ్రామంలోని నిరుద్యోగ యువతుల కోసం, ఆడబిడ్డల కోసం వారు స్వయం ఉపాధి కల్పించుకునే విధంగా వారి కాళ్ల మీద వాళ్లు నిలబడాలని తన సొంత ఖర్చుతో మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి, ట్రైనర్‌కు వేతనాలు చెల్లిస్తూ శిక్షణ పూర్తయ్యి ఎన్. ఎ. సి సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందే వరకు కూడా ప్రతిరోజు భోజనం పెడుతూ, ఇంకా తన గ్రామంలోని మహిళలకు ఏదో చేయాలని పరితపిస్తున్న రేండ్ల దంపతులను ఈ సందర్భంగా అభినందించారు. కాగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో ఒకరోజు ప్రత్యేక శిక్షణ తీసుకొని పరీక్షలు నిర్వహించి మహిళలకు విలువైన సర్టిఫికెట్లు అందజేయడం ద్వారా మహిళలు తాము ఎంచుకున్న కుట్టు మిషన్ రంగంలో ఆర్థిక పరంగా రాణించడానికి అవకాశం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, రాష్ట్ర బీసీ మహిళ ఉపాధ్యక్షురాలు సరోజ, ఎన్.ఎ.సి కంస్ట్రక్టర్ సబితా, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్, కుట్టు మిషన్ ట్రైనర్లు శ్యామల స్వప్న, కవిత, శివ పటేల్, మహిళలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితులకు జీవిత ఖైదు

**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 20 :**ఇంటి బయట ఆడుకుంటున్న పన్నెండు ఏళ్ల బాలికను మాయమాటలతో కిడ్నాప్ చేసి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితులకు జీవితకాల కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల పది వేల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి కె. ఉమాదేవి గురువారం తీర్పు వెల్లడించారని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2021 ఫిబ్రవరి 7 న ఇంటి బయట అడుకుంటున్న బాలిక వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చి మాయమాటలతో బలవంతంగా మోటార్ సైకిల్ పై తీసుకెళ్లి నగర శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో పోస్కో యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా ఈ కేసు విచారించిన జడ్జి బాలిక కిడ్నాప్ లైంగికదాడికి పాల్పడిన ఖమ్మం రమణ గుట్ట ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ కాలేపల్లి సంపత్, అతనికి సహకారించిన మరో నిందుతుడు మంచి కంటి నగర చెందిన పెయింటర్ పసువుల నవీన్ లకు జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల పది వేల రూపాయలు జరిమానాలు విధించారని తెలిపారు

## ప్రజల రక్షణ కోసమే షీ టీం




**రామగిరి-నవభూమి:** ప్రజల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో రామగిరి, బేగంపేట్ క్రాస్ రోడ్ లోని కాకతీయ స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్ లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీ ల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్ లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయి లకు ఎలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, హెడ్ మాస్టర్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## శివాజీ జయంతి సందర్భంగా, వినాయక విగ్రహం ఏర్పాటుకు షెడ్డు నిర్మాణం

### వాసవీ క్లబ్ అధ్యక్షులు, బిజెపి పట్టణ కోశాధికారి విట్టలేష్ గుప్తా




**మెదక్ నవభూమి ప్రతినిధి -** మెదక్ పట్టణం చెందినవాసవి క్లబ్ పట్టణ అధ్యక్షులు, బిజెపి పార్టీ పట్టణ కోశాధికారి బెజుగం విట్టలేష్ గుప్తా నిరుపేదలకు సేవ చేయాలనే మానవత దృక్పథం తో వాసవి క్లబ్ పట్టణ అధ్యక్షులు, బిజెపి పార్టీ పట్టణ కోశాధికారి బెజుగం విట్టలేష్ గుప్తా గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు సహాయం అందించాలనే దృక్పథం తో వివిధ సేవ కార్యక్రమంలు చేస్తున్నారు. దాంట్లో భాగంగా వినాయక చవితి కి స్థలం లేని నిర్వాహకులు ఇబ్బంది పడకుండా 24 వ వార్డులో బ్రాహ్మణ వీధి, ఫత్తేనగర్ చెందిన యువకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేసుకోవాట్లని పేర్కొన్నారు.

## జ్ఞానసమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం

### స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిన వీరయ్య

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 20 :** జ్ఞానసమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యంగా పనిచేయాలని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిన వీరయ్య అన్నారు. ఖమ్మం నగరంలో గురువారం జరిగిన స్వేరోస్ సమావేశంలో ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వేరోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య ప్రకటించారు. స్వేరోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా మొండితోక ఈదయ్య, కార్యదర్శిగా రమేష్, ఉపాధ్యక్షులుగా తగరం శ్రీకాంత్, మహేష్, గోవిందరాజు, కోశాధికారి రమణ, అధికార ప్రతినిధి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిలు సుధాకర్, వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవి, పనిచేయాలని పిలుపునిచ్చారు.

## వీపనగండ్ల మండల కేంద్రంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

### ■ మంత్రికి వినతి పత్రం ఇచ్చిన గ్రామస్తులు




**వీపనగండ్ల ఫిబ్రవరి 21 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజలు మేము రాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ వీపనగండ్ల మండల కేంద్రంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని దానికి అనుసంధానంగా 100 పడకల ఏరియా హాస్పిటల్ పెంచుతూ ఇక్కడ నర్సింగ్ కళాశాల ను ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉండేటటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు విద్యాపరంగా వైద్యాన్ని నేర్చుకొని పేద ప్రజలకు సేవలు అందించే విధంగా ఉంటుందని వారు ఆయనతో తెలిపారు. అదేవిధంగా పానగల్ వీపనగండ్ల చిన్నంబావి పెబ్బేరు మండలాలకు సంబంధించినటువంటి విద్యార్థినిలు అనేకమంది ఉదయాన్నే లేచి వనపర్తి కర్నూలు హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలలో లోని నర్సింగ్ కళాశాలలో విద్యను అభ్యసించే అవసరం ఏర్పడిందని వారు ఈ సందర్భంగా ఆయనకు తెలిపారు. మార్మూల ప్రాంతమైనటువంటి వీపనగండ్ల మండల కేంద్రంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే ఇక్కడ విద్యార్థినిలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ సేవలు పేద ప్రజలకు అందించే అవకాశం ఉంటుందని ఆయనకు తెలిపారు. అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు విద్యా వైద్యానికి ఎక్కువ నిధులు కేటాయించి ఈ ప్రాంతంలో అందరికీ వైద్యం విద్య అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇక్కడ ఉండే 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా హాస్పిటల్ గా తీర్చి దిద్దితే ఈ ప్రాంతంలోని ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ రవీందర్ రెడ్డి మునిగొండ గోపి నారాయణరెడ్డి సుదర్శన్ రెడ్డి వెంకటేష్ సంగినేనిపల్లి మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ తోపాటు వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలకు రూ.15 లక్షల నిధులు

### ■ నాయకులు అధికారులతో కలిసి భూమి పూజ చేసిన మంత్రి జూపల్లి







**వీపనగండ్ల ఫిబ్రవరి 21 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో 15 లక్షలు నిధులు మంజూరైన సందర్భంగా భూమి పూజ కార్యక్రమానికి కస్తూర్బా పాఠశాలకు వస్తున్న సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ,,,విద్యార్థులు చదువును కష్టంగా భావించకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రతిరోజు విద్యార్థులకు ప్రార్థన సమయంలో మహనీయుల చరిత్రను వివరించాలని దీనితో విద్యార్థులకు ధైర్యము, సాహసము, పట్టుదల పెరగడమే కాక నిరాశ లోను కాకుండా ఉంటారని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులు భోజనం చేయడానికి కావాల్సిన డైనింగ్ హాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని డైనింగ్ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని పాఠశాల ఎస్ఓ అరుణ మంత్రి జూపాలి దృష్టికి తీసుకొచ్చారు. డైనింగ్ హాల్ నిర్మాణం కోసం కూడా త్వరలో నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు విజయ్, మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు, కేజీబీవీ ఉపాధ్యాయురాలు, కేజీబీవీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట బోనస్ రైతు బ్యాంక్ ఖాతాలో వెంటనే జమ చేయాలి

### ■ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి



**వీపనగండ్ల ఫిబ్రవరి 21 నవభూమి-** వీపనగండ్ల మండలం సిపిఎం బొల్లారం గ్రామ కార్యకర్తల సమావేశం సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరి పంటకు బోనస్ ఇస్తామని ప్రకటించడం జరిగింది. క్వింటాల్ కు 500 రూపాయలు ఇస్తామని వాగ్దానం చేయడం జరిగింది. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ప్రారంభంలో మాత్రమే10 శాతం రైతులకు మాత్రమే వరి బోనస్ డబ్బులు ఇవ్వడం,90 శాతం రైతులకు ఇప్పటికీ వరి బోనస్ డబ్బులు రాక ఆందోళన గురవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ప్రతి రైతుకు, వరి బోనస్ డబ్బులు రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ కూడా 45 శాతం రైతులకు ఇప్పటికీ రుణమాఫీ కాక ఆందోళనలకు గురవుతున్నారని. రైతు భరోసా మూడు ఎకరాలకు వరకు వేశామని చెప్తున్నారు కానీ ఇప్పటికీ 30% పైగా రైతులకు మూడెకరాల్లో ఉన్న రైతులకు కూడా అందలేదన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో వెంటనే మాట్లాడి జూరాల ప్రాజెక్టుకు తాగు, సాగునీరు విడుదల చేయించుకుని చిన్నంబాయి చివరి ఆయకట్టు రైతులు వరకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం కృష్ణయ్య, సిపిఎం మండల నాయకులు వి కృష్ణయ్య, బాలగౌడ్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రానికి ఇరుముడితో బయలుదేరిన శివ స్వాములు









**వీపనగండ్ల ఫిబ్రవరి 21 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రం నుండి మహిమానిత పుణ్యక్షేత్రమైన శ్రీశైల క్షేత్రానికి శివ స్వాములు ఇరుముడితో పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. మండల కేంద్రంలోని వీపనగండ్లలో శివ స్వాములు 41 రోజులు ఉపవాస దీక్షతో శివమాలను ధరించి గురువారం రోజు స్థానిక ఉమామహేశ్వరాలయంలో ఇరుముడి ధారణ చేశారు. మొదటగా శివాలయంలో శివ స్వాములు భక్తిశ్రద్ధలతో శివలింగానికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. శివ స్వాములు గోత్రనామాలతో పూజలు నిర్వహించి ఇరుముడి బస్తాలో మల్లికార్జున స్వామికి సంబంధించిన పూజా సామాగ్రి పసుపు, కుంకుమ, గంధం, విభూతి, కర్పూరం, టెంకాయలు, బియ్యం, బిల్వదళాలు తో పూజలు నిర్వహించి ఇరుముడి పూజా కార్యక్రమాన్ని గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాదయాత్రగా బయలుదేరుతున్న శివ స్వాములకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు భాజా భజంత్రీలు భజన కార్యక్రమాలు మధ్య వీడ్కోలు పలికారు. అలాగే శివ స్వాములకు సహకారం అందించిన రాజకీయ పార్టీల నాయకులకు గ్రామ పెద్దలకు, గురు స్వాములను, శివ స్వాములు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజకీయ పార్టీల కతీతంగా ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 20 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మ గుడి)లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్య నిర్వాహణాధి కారి ఎన్. రజినీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పముల తో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు

# మాతృభాష మృత భాష కారాదు

- విశ్వశాంతిలో మాతృభాషా దినోత్సవం
- మాతృభాష పట్ల అవగాహన కార్యక్రమాలు



**సత్తుపల్లి నవభూమి ఫిబ్రవరి 20 :** ఒక భాషను చదవటం ,రాయటం, మాట్లాడటం మరచిపోతే కాలక్రమేణా అది మృత భాషగా మారుతుందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఫిబ్రవరి 21ని పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయం లో గత రెండు రోజులుగా విద్యార్థులకు మాతృభాష పట్ల అవగాహన కొరకు వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు గురువారం బహుమతులుగా పుస్తకాలు అందజేశారు. 100 వేమన పద్యాలను చూడకుండా అనర్గళంగా అప్పగించిన 25 మంది విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ బెంగాల్లో మాతృభాష అమలు కోసం పాకిస్తాన్ కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన బెంగాలీ విద్యార్థుల త్యాగాలకు నివాళిగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచ మాతృభాష దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎమెస్కో పిలుపు మేరకు 1999 నుంచి ప్రపంచవ్యాప్తంగా 188 దేశాలు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో సుమారు 7000 భాషలు ఉండగా వాటిలో 2400 భాషలు అంతరించిపోవడం జరిగిందన్నారు. మాతృభాష చదవటం ,రాయటం, మాట్లాడటం తగ్గడం వలనే ఈ దుస్థితి కలిగినట్లు వివరించారు. భవిష్యత్తు అవసరాల దృశ్య ఆంగ్లము తదితర పర భాషలు నేర్చుకుంటున్నప్పటికీ మాతృభాషను మరవకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శైలజ, రమణమూర్తి, మణి , రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యే విద్యార్థుల భవితకు పునాది

- ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు
- ముగిసిన మండల స్థాయి ప్రతిభా పరీక్ష, క్విజ్ పోటీలు



**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 20 :** విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాథమిక విద్యే పునాది వారిలో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసి సృజనాత్మకతకు పదును పెడుతూ పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని మండల విద్యాధికారి నక్కా రాజేశ్వరావు కోరారు.గురువారం సత్తుపల్లి పాత సెంటర్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లోని సామర్థ్యాలను మెరుగు పరచడం ద్వారా వారి మేధా శక్తిని పెంపొందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడంలో ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలన్నారు.ఈ ప్రతిభా పోటీలు ప్రతి ఏడాది నిర్వహిస్తామని ఆయన అన్నారు.ఉపాధ్యాయులందరూ తమ పిల్లలని ఈ పోటీలకు సంసిద్ధులను చేస్తూ కొత్తగా చేరబోతున్న ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించాలని కోరారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహణకు, బహుమతులకు 10 వేల రూపాయలు అందజేసిన సిద్దారం పాఠశాల హెచ్.ఎం బాలయ్య ను సన్మానించారు.అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్లు శైలకుమారి, యాకూబ్, జయరాజు ,సెక్రటరీ సుధాకర్ రెడ్డి,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ విభాగంలో ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల, కోట తుంబూరు ప్రాథమిక పాఠశాల ప్రథమ స్థానం సాధించగా యూ.పీ. ఎస్ రుద్రాక్షపల్లి ద్వితీయ, గాంధీనగర్ పాఠశాల తృతీయ స్థానం పొందాయి. టాలెంట్ టెస్ట్ విభాగంలో 5వ తరగతిలో గంగారాం హెచ్.డబ్ల్యూ ప్రథమ, యూ.పీ.ఎస్ సిద్దారం, ఎన్టీఆర్ నగర్ పాఠశాలలు ద్వితీయ,రుద్రాక్షపల్లి,కోట తుంబూరు పాఠశాలలు తృతీయ బహుమతి పొందాయి. 4వ తరగతిలో ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రథమ, పీ.ఎస్ సత్తుపల్లి ద్వితీయ,ఎన్టీఆర్ నగర్ తృతీయ స్థానాలు సాధించాయి. 3వ తరగతిలో బూరుగు మాలపల్లి ప్రథమ,పీ.ఎస్ సత్తుపల్లి ద్వితీయ, కాకర్లపల్లి హెచ్.డబ్ల్యూ తుతీయ స్థానాలు పొందాయి.

## యూనిట్ సభ్యులకు సబ్సిడీ కింద మంజూరైన చెక్కును

# అందజేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్



**భద్రాచలం ఫిబ్రవరి 20 నవభూమి ప్రతినిధి:** నిరుద్యోగ గిరిజన యువతి,యువకులు ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండి స్వశక్తితో కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని ఆర్థికంగా వెసులుబాటుతో జీవనోపాధి కల్పించుకొని పదిమందికి ఉపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు అశ్వాపల్లి మండలం శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ సభ్యులకు సబ్సిడీ కింద మంజూరైన చెక్కును అందించి ఇటుకలు తయారు చేసే విధానాన్ని మరియు ఇటుకల కొరకు వాడే యాష్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వస్శక్తితో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి గిరిజన యువకులు నలుగురు 15 లక్షల సబ్సిడీతో 25 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసుకున్న శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ను గిరిజన యువతి, యువకులు సమన్వయంతో సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుగాని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు గిరిజన యువతి,యువకులు యూనిట్ ను నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి 25 లక్షల యూనిట్ కాస్ట్ తో శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ నెలకొల్పుకొని దాని ద్వారా తయారుచేసిన ఇటుకలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. ఇటుకల తయారీ కోసం మరియు సిమెంటు సొంతంగా తామే కొనుగోలు చేసుకుని నాణ్యత గల ఇటుకలు తయారుచేసి సరసమైన ధరలకు అమ్ముకోవాలని అన్నారు. శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ యూనిట్ నెలకొల్పుటకు 25 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 15 లక్షలు సబ్సిడీ లభించిందని, 2.5 లక్షలు బెనిఫిషర్ కంట్రిబ్యూషన్ తో యూనిట్ను ఏర్పాటు చేసుకున్నామని, 7.5 లక్షలు బ్యాంకు రుణము లభించిందని, దానితో శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ ను అభివృద్ధి చేసుకుంటామని గిరిజన యువతి,యువకులు పీఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, ధనలక్ష్మి బ్రిక్స్ యూనిట్ సభ్యురాలు శ్రీమతి సుశీల, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.